ప్లాస్టిక్ రహిత సమాజంలో భాగస్వామ్యం కావాలి

జిల్లా ప్రత్యేక అధికారి నారాయణ భరత్ గుప్తా

సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలం లోని పెదబొండపల్లిలో స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలో ఇంటింటికీ రెండు రకాల చెత్త సేకరణ తొట్టెలను స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర, కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా చేసేందుకు ఈ చెత్త సేకరణ తొట్టెలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. మన గ్రామంలో ప్లాస్టిక్ ను నిషేధిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్లాస్టిక్ రహిత సమాజానికి నాంధి పలకాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాల్లో దేనికైనా గుడ్డ సంచులను వినియోగిస్తారని, అదే విధంగా జిల్లాలో కూడా ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి గుడ్డ, పర్యావరణానికి హానికరం లేని వస్తువులను వినియోగించాలని సూచించారు. అంతకుముందు అదే గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని, డిఆర్డిఏ ఏర్పాటు చేసిన గుడ్డ సంచుల విక్రయ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, ఎమ్మెల్యేతో కలిసి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పూర్వపు ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేవారని, ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ కావడం, పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన అనారోగ్యం పాలవుతున్నట్లు చెప్పారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ గుడ్డ సంచులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అసుతోష్ శ్రీవాస్తవ, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి, ఎంపీడీవో, తాసిల్దార్, వెలుగు ఏపిఎం, ఉపాధి హామీ ఏపీవో ఇతర అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీస్ అధికారులు,సిబ్బంది ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిలువరించాలనే సదుద్దేశంతో పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారుదేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోజరిగిన కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐలు నాయుడు, శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు డిసిఆర్బి, ఎస్బి, కమ్యూనికేషన్, మహిళా సెల్,డిపిఓ,ఆర్మ్డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ : విద్యార్థులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో మక్కువ చిన్న భోగిలి రోడ్డులో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం లో నలుగురికి గాయాలయ్యాయి. రెండు బైకులపై వస్తున్న వీరు ములక్కాయ వలస సమీపంలో ఢీకొన్నారు. గాయపడినవారిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వెంకట బేరిపురం గ్రామానికి చెందిన గంటసాగర్, మక్కువ గ్రామానికి చెందిన కాత.తనూజ్ కుమార్, చోడవరపు జస్వంత్ చెముడు గ్రామానికి చెందిన వై వంశీ లను పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఖాతా తనూజ్ కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఒంగోలు ఐఐఐటికి ఎంపికైన సంస్కృత పాఠశాల విద్యార్థిని సాయిశ్రీ

విశాలాంధ్ర-బెలగాం: ఆర్జీయూకేటీ ఆంధ్రప్రదేశ్ 2025-26 సంవత్స రానికి రెండవ దఫా ఎంపికలో పార్వతీపురం జడ్పీ సంస్కృత పాఠశాల విద్యార్థిని వారణాసి సాయిశ్రీ ఒంగోలు ఐఐఐటికి ఎంపికైనట్లు ఆ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉత్తరావిల్లి గోవిందరావు నాయుడు తెలిపారు. ఈనెల 17వ తేదీన నూజివీడులో జరిగిన కౌన్సిలింగ్ కు విద్యార్థి తల్లిదండ్రులతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు గోవిందరావు నాయుడు మాస్టారు స్వయంగా వెళ్లి ఆమెను అడ్మిషన్ చేయించినట్లు సంస్కృత పండితులు జెవి తిరుమలాచార్యులు తెలిపారు. ఫేస్ 1, ఫేస్ 2లలో ప్రవేశం పొందిన ఇద్దరు విద్యార్థులను, ఎంతగానో సహకరించిన సైన్స్ ఉపాధ్యాయుడిని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

భవిష్యత్ కార్యచరణపై ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కార్యవర్గ, సమితి సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-బెలగాం : ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లా ఎఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కార్యవర్గ, సమితి సభ్యుల సమావేశం విశాఖ పోర్ట్ యూనియన్ ఎఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం. మన్మథరావు అధ్యక్షతన నిర్వహించారు. భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రావులపల్లి రవీంద్రనాథ్ హాజరై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణతో పాటు విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం ..

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: చేయిచేయి కలిపి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పారిశుధ్య పక్షోత్సవాలను ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పట్టణంలోని 15 సచివాలయాల పరిధిలో 30 వార్డులలో ప్రతిరోజు ప్రజలకు ప్లాస్టిక్ నివారణ, పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన అనారోగ్యాలకు పాలవ్వడం జరుగుతుందని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా గన్నీ సంచులను ప్రజలు వాడుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. అలాగే నివసిస్తున్న చోట అపారశుద్ధ్యం లేకుండా పరిశుభ్రతను పాటిం చాలని కోరారు.కాలువలలో యాంటీ లార్వా ఆపరేషన్, రహదారులు,మురుగు కాల్వలను శుభ్రం చేయించడం జరుగుతుందని, ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అనంతరం పారిశుద్ధ్య నిర్వహణపై పాటించాల్సిన నియమాలను ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి లక్ష్మి, జేఏఓ అశోక్‌కుమార్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ కే రామా రావు, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, రెవెన్యూ, పరిపాలన విభాగ, మెప్మా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం టి ఆర్ ఎం ఎం పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరును కమీషనర్ పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

సాకి గెడ్డకు భారీగా వరద నీరు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని పుట్టూరు- లచ్చిరాజుపేట గ్రామాల మధ్య ప్రధాన రహదారి పై ప్రవహిస్తున్న సాకి గడ్డకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. శనివారం ఉదయం ఊహించని విధంగా కుండపోతగా వర్షం కురవడంతో ఎగువ నుంచి వరద నీరు గడ్డలో కొచ్చి చేరి ఉధృతంగా ప్రవహిస్తుంది. మండల పరిధిలో ఇప్పటికే సగానికి పైగా వరి ఉభాలు పూర్తయినట్లు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి అశోక్ చెబుతున్నారు. అయితే కురిసిన కొండపోత వర్షం మూలంగా మిగిలిన కొన్నిచోట్ల వరి నాట్లు ప్రక్రియ కూడా పూర్తవుతుందని రైతులకు మరి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది వరుణదేవుడు కరుణించడని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శాఖ పరంగా కూడా ఎక్కడ ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. వరి రైతులు తగు జాగ్రత్తలు పాటించి, పంట దిగుబడిని పెంపొందించుకోవాలని అవసరమైతే సలహాలు సూచనలు తీసుకోవాలని రైతన్నలకు కోరారు.

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ ను నిర్మూలించాలి

ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ మానవ మనుగడకే పెను ముప్పు అని ప్లాస్టిక్ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సీతంపేట ఐటిడిఏలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను పీవోతో పాటు అధికారులు శుభ్రం చేశారు. అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చినబాబు, డీడీ అన్నదొర, ఏవో వి.సునీల్, పీహెచ్ వో వెంకట గణేష్, అకౌంట్స్ ఆఫీసర్ విజయరాణి, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలి

గామీణ ప్రజలు పరిశుభ్రత పాటించాలి

వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలి

ఎమ్మెల్యే విజయ్ చంద్ర



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : గ్రామీణ ప్రాంత ప్రజలు పరిశుభ్రతను పాటించి, వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించుకుని పూర్వంలా సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించాలని, ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శనివారం మండలంలోని పెద్ద బండపల్లి గ్రామంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో గల అనేక వీధుల్లో పర్యటించి, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి గ్రామస్తులతో మాట్లాడి స్వచ్ఛభారత్ ఆవశ్యకతను వివరించారు. తడి చెత్త, పొడి చెత్తను విభజించి, మహిళలు ఆదర్శం కావాలని కోరారు. ఇంటి వ్యర్థాలు ,శుభకార్యాల్లో వ్యర్థాలు గ్రామాల్లో పార వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అప్పగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు, ఆరోగ్యాలను కాపాడుకునేందుకు ప్రయత్నించాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో రోగాల బారిన పడకుండా జీవించగలమని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ కార్మికులను సత్కరించి, గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగు కోసం వారు చేస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. ప్రజలు నిండు నూరేళ్ల బ్రతికేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకుని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో పెద బొండపల్లి గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందని, పరిశుభ్రతలోను ఆ ఒరవడిని కొనసాగించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలు విరివిగా అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను సుందరంగా తీర్చుకుందామని జిల్లా ప్రత్యేక అధికారి నారాయణ భరత్ గుప్త అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన మూలగా రోగాలు ప్రభలే అవకాశం ఉందని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని అది క్షేత్ర స్థాయిలోనే శ్రీకారం చుట్టాలని ప్రజలకు కోరారు.ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాన్ని సందర్శించి వర్గాల నుండి ఎరువులు తయారీలో అధికార యంత్రాంగం తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఐ టి డి ఏ పిఓ శ్రీవత్సవ , డిఆర్డిఏ పిడి సుధారాణి, డి ఎల్ పి ఓ, వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవో రమేష్, తహసిల్దార్ ప్రసాద్,జిల్లా అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలు-పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-రంపచోడవరం: ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ లోను ప్రతి పంచాయతీ పరిధిలో గ్రామాలలో, వివిధ ప్రభుత్వ పాఠశాలలలో, వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి అదేవిధంగా ప్లాస్టిక్ ను నివారించి అదేవిధంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో నీటి నిల్వలు లేకుండా దోమలు ప్రబలకుండా ఎక్కడికక్కడ తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలో పర్యటక ప్రాంతాలలో పర్యటకులు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఎక్కడికక్కడ చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దే విధంగా మనందరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎప్పటికప్పుడు మురుగునీటి కుంటలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శేషారెడ్డి, వైద్యాధికారులు ఏరియా ఆసుపత్రికి సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేతుల పండుగా గోరింటాకు పండుగ

విశాలాంధ్ర - ఎటపాక : ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు.. ఆరేళ్ల బాలికల నుంచి అరవయేళ్ల ముత్తయిదుల వరకూ ఒకటే సందడి. గోరింటాకు కోసుకునో, కొనక్కునో తెచ్చుకోవడం.. దానిని ముద్దగా నూరడం.. చేతులకు, కాలి వేళ్లకు, పాదాలపై రకరకాల డిజైన్లలో పెట్టుకోవడం. ఇదంతా ప్రతి ఇంటా కనిపించే గొప్ప ముచ్చట .గోరింటాకును స్త్రీలు సౌభాగ్యానికి చిహ్నంగా భావిస్తారు. గోరింటాకు అంటే గోటికి అంటు ఆకు" అని అర్థం. అంటే గోళ్లను పండించేది అని అర్థం.

ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు, ఎన్ఎస్ఎస్ అధికారి డి.శ్రీను, అధ్యాపకులు పాల్గొన్నారు.

జి.మాడుగుల తహసీల్దార్ జి. రాజుకుమార్ కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి.రాజుకుమార్‌కు అల్లూరి జిల్లా గిరిజన ఐక్యవేదిక నాయకులు దుస్సాలువ కప్పి సన్మానం చేయడం జరిగింది చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుర్ల లోవరాజు మాట్లాడుతూ స్నేహితుడు మిత్రుడు రాజకుమార్ గిరిజన ప్రాంతంలో యువ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరమన్నారు, భవిష్యత్తులో గిరిజన ప్రాంతంలో మరిన్ని అత్యునంత పదవులు చేపట్టి గిరిజన ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన ఐక్య వేదిక జిల్లా సహాయ కార్యదర్శి కొండపల్లి మత్య రాజు, లంకెల కళ్యాణ్, నాయకులు కొంతలంగి వెంకటరమణ, సెగ్గే పోతురాజు కె.సాయి పాల్గొన్నారు.

వీరఘట్టంలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-వీరఘట్టం: మండలంలోని యూనియన్ బ్యాంక్ పక్కన ఉన్న కొత్తకోట వెంకటరావు చెందిన గోడౌన్ శుక్రవారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో గోను సంచులు, ప్లాస్టిక్ వస్తువులు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రమాద తీవ్రత ఎక్కువ అవ్వడం వల్ల గోడౌన్ సంబంధించి బిల్డింగ్ అంతా దెబ్బతింది, నష్టం అంచనాల్లో ఎనిమిది లక్షలు వరకు ఉంటుందని తెలిపారు, ఫైర్ ఇంజిన్ లో సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేశారు, ప్రమాదం ఎలా జరిగిందో తెలియడం లేదు.

ఫోక్సో చట్టం పై అవగాహన

విశాలాంధ్ర-జీ మాడుగుల మండలం కోడపల్లి పంచాయతీ బంధ వీధి జి టి ఏ స్కూల్ సందర్శించి విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించిన జి మాడుగుల ఎస్సై షణ్ముఖరావు, ఈ సందర్భంగా శనివారం జి టి ఏ స్కూల్ విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహం నిషేధ చట్టం గురించి వివరించారు, మరియు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు, అంతేకాకుండా భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలంటే ఏ విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థానాలకు చేరుతామో వివరించడం జరిగింది.

22 వ తేదీన జి ఓ నెం.3 పై వర్కుషాపు

ఐటిడిఏ ఇంచార్జి పిఓజెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు విజయవాడ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు జి.ఓ నెం. 3, గిరిజన చట్టాలపై ఒక రోజు వర్కుషాపు నిర్వహిస్తున్నామని ఐటిడి ఏ ఇంచార్జి పి. ఓ. జె.సి డా. ఎం. జె. అభిషేక్ గౌడ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వర్కుషాపు కు గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నేతలు, ఆదివాసీ గిరిజన సంఘాలు, గిరిజన మహిళా సంఘాలు, అందరూ జాయింట్ యాక్షన్ కమిటీలు, సాధన కమిటీలు, గిరిజన విలేఖరుల సంఘాలు, లాయర్ల యూనియన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్స్, గిరిజన పెద్దలు వివిధ సంఘాల నేతలు పాల్గొని జి. ఓ నెం.3 మరియు ఏజెన్సీ చట్టాలు మీద అభిప్రాయాలను తెలియజేయాలని పి. ఓ కోరారు.

ప్లాస్టిక్‌ని నియంత్రించాలి

విశాలాంధ్ర-జీకే విధి : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు రింతాడ పంచాయతీ సెక్రెటరీ అరుణ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సచివాలయం నుండి ఆశ్రమ ఉన్నంత పాఠశాల వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సచివాలయం సిబ్బంది, పాఠశాల పిల్లలతో ర్యాలీగా చేసి మానవహారం ఏర్పడి ప్లాస్టిక్ పై నినాదాలు చేశారు. జరిగింది. ఈ సందర్భముగా పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు షాపుల్లో అమ్మితే భారీ జరిమానా విధిస్తామని ఆయన అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం ప్రజలు పరి శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, సచివాలయం సిబ్బంది, దుకాణ దారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

విశాలాంధ్ర-కొయ్యూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం తోట దొరబాబు అధ్వర్యంలో కొయ్యూరులో నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్‌పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం,దీపం పథకం,అన్నక్యాంటీన్లు,మెగా డిఎస్సి, ఎస్సి ద్వారా 16437 ఉపాధ్యాయ ఉద్యోగాలకు రూపకల్పనా చేసిందన్నారు. వర్గీకరణ,బీసీ సంక్షేమం, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు.ఈ కార్యక్రమంలో బుద్దరాళ్ల పండు, పాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్సీపి బలోపేతానికి గ్రామ కమిటీలు

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర-అనంతగిరి: గ్రామస్థాయి నుంచి వైఎస్ఆర్సిపి పార్టీని మరింత పటిష్టంగా ఉండేందుకుగాను గ్రామ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నట్లు అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తెలిపారు. అనంతగిరి మండలంలోని రొంపల్లి, గరుగుబిల్లి, గుమ్మకోట, భీం పోలు పంచాయతీలలో గ్రామ కమిటీలను ఎంపిక చేసే కార్యక్రమంలో ఆయన నేరుగా పాల్గొని గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ, అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు లతో కలిసి ఆయా పంచాయతీలో పర్యటించి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.ప్రతి గ్రామంలోనూ గ్రామ కమిటీతో పాటు,యువజన,మహిళ రైతు విభాగాలను ఏర్పాటు చేస్తున్నామని, పార్టీ కార్యకర్తలు కమిటీ సభ్యులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించి రానున్న స్థానిక ఎన్నికలు 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జయకేతనం ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. రొంపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా కోటపర్తి రామకృష్ణ,గరుగుబిల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎరగడ పోలిరాజు, గుమ్మకోట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అంటిపర్తి పెంటయ్య, భీంపోలు పంచాయతీ అధ్యక్షునిగా ఎర్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతోపాటు కమిటీ సభ్యులను ప్రకటించారు. అదేవిధంగా గుమ్మకోట యువజన విభాగ అధ్యక్షుడిగా గత్తుం హరికృష్ణ, రైతు విభాగ అధ్యక్షుడిగా శిల్ప జన్ని కన్నయ్యలను ఎంపిక చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమంలో వీరు పాలుపంచుకుంటూ గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొనివెల్లగా అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ.శెట్టి నీలవేణి మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలలో కార్యకర్తలంతా ఏకాభిప్రాయం మేరకు వైఎస్ఆర్సిపి బలపర్చిన అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొర్రా సూర్య నారాయణ, పార్టీ అధ్యక్షులు,పాగి అప్పారావు సర్పంచుల ఫోరం అధ్యక్షులు,కోటపర్తి చిరంజీవి సర్పంచ్ రొంపల్లి,నేగల శ్యాంసన్ మండల కార్యవర్గ సభ్యుడు, కెలాయి తవిటి నాయుడు, ఎంపీటీసీ గుమ్మకోట,పోయి రామకృష్ణ మండల కార్యవర్గ సభ్యుడు, పాడి కృష్ణమూర్తి వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షుడు,రేగబోయిన స్వామి అరకు నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడు, శిరగం అశోక్ ఎంపిటిసి భీంపోలు, చేపల పైడితల్లి, మహిళా నాయకురాలు,కన్నయ్య వైస్ సర్పంచ్ గుమ్మ కోట,పెరుమళ్ళ మహేష్,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మామిడి అప్పలకొండ వైస్ సర్పంచ్, భీంపోలు. తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి ప్రశ్నార్థకంగా మారిన తొలుకులగెడ్డ రిజర్వాయర్

-నాలుగేళ్లుగా మరమ్మతులకు నోచుకోని చెక్ డాం గేట్లు

_ఆందోళన చెందుతున్న రైతులు

విశాలాంధ్ర-కొయ్యూరు: నాలుగేళ్లుగా చుట్టు బంధ గ్రామంలో గల తొలుకుల గెడ్డ రిజర్వాయర్ మరమ్మతులకు నోచుకోక రెండు వందల ఎకరాల్లో సాగుచేసే రైతులు పంటలు పండించుకునేందుకు నీరు అందక వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ చుట్టు బంధలో ఉన్న తోలుకులగెడ్డ రిజర్వాయర్ ఏళ్ల తరబడి ఉంది. ఈ రిజర్వాయర్ పై వలసంపేట, భీమవరం, చుట్టు బంద, రిట్టమానుపాలెం తదితర గ్రామాలు రైతులు సుమారుగా 200 ఎకరాలు పైగా వరి, మిరప, వంగ, పత్తి, టమాట, సాగు చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో సాగు చేసుకునే రైతులకు ఈ రిజర్వాయర్ రైతులకు ఎంతగానో ఉపయోగపడేది. నాలుగేళ్లుగా ఈ రిజర్వాయర్, రెండు చెక్ డాములు మరమ్మతులకు గురై రిజర్వాయర్లో నీరు పంట కాలువలకు వెళ్లే పరిస్థితి లేదు. దీనికి తోడుగా పంట కాలువలు కూడా ఏళ్ల తరబడి పూడిక తీతలు తీయకపోవడం తో పలుచోట్ల కాలువలు గండి కొట్టి అద్వానంగా మారిందని రైతులు అంటున్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత ఇరిగేషన్, ఉపాధి హామీ అధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ రిజర్వాయర్ ఉన్నప్పటికీ అలంకారప్రాయంగా తప్ప వర్షాభావంతోనే పంటలను సాగు చేసుకో వలసిన పరిస్థితులు వచ్చాయని రైతులు అంటున్నారు. అతివృష్టి అనావృష్టితో పంటలకు భారీ నష్టాలు వచ్చే పరిస్థితులు ఎదుర్కొంటు న్నామన్నారు. అదే రిజర్వాయర్ వినియోగంలో ఉంటే నష్టాలు వచ్చినప్పుడు ఈ నీరు వాడుకొని లాభాల బాటలో ఉంటామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెక్ డాములు మరమ్మత్తులు, పంట కాలువలు పూడికతీతలు చేపట్టాలని రైతులు రుత్తల రామకృష్ణ, మల్లేశ్వరరావు, గోవింద, కోరుతున్నారు.

నగరి ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి

ఎంపీపీ శోభారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మహిళా సమాజం సిగ్గుపడేలా మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను తక్షణమే చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అరెస్టు చేయాలని స్థానిక ఎంపీపీ మజ్జి శోభ రాణి అన్నారు. వైసిపి నాయకురాలు, మాజీ మంత్రి ఆర్కే రోజాపై సభ్య సమాజం సిగ్గుపడేలా నగరి ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేయడం బాధాకరమని దీనిపై తక్షణమే రాష్ట్ర మహిళా కమిషన్ జోక్యం చేసుకొని ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఉంటూ బాధ్యతగల ఎమ్మెల్యేగా గెలిచి మహిళలపై కించపరిచే విధంగా మాట్లాడడం చూస్తుంటే దీని వెనక కూటమి నాయకుల ప్రమేయం ఉందని ఆరోపించారు. మహిళలకు పెద్దపీట వేస్తున్నామని ఊదరగొడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు దీనిపై ఎలా స్పందిస్తారో...? సభ్య సమాజం సిగ్గుపడేలా మాట్లాడిన ఎమ్మెల్యే పై ఎటువంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు

అభివృద్ధిని చేయలేక వ్యక్తిగత విమర్శలు

టీడీపీ నాయకులపై వైసీపీ ఫైర్

విశాలాంధ్ర-మోతుగూడెం: చింతూరు మండలంలో చింతూరు మండల టిడిపి నాయకులు మొన్న రెండు ప్రెస్ మీట్ లు పెట్టి వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పై ఎమ్మెల్సీ అనంత బాబు పై విమర్శలు చేయటం శోచనీయమని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయ పడింది. చేతకాని అమలు చేయలేని ఎన్నో వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ...ఇచ్చిన హామీలను అమలు చేయలేక అభివృద్ధి చేయలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి ఆ పార్టీ నాయకులు ఎంతసేపు వైయస్సార్ పార్టీ నాయకులను తిట్టటం జగన్ ని తిడుతూ ప్రజల యొక్క మైండ్ ని దారి మళ్ళిస్తూ ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారు... ఈ సంవత్సర కాలంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. అది చెప్పకుండా వాళ్ల పార్టీ అధ్యక్ష పదవుల కోసం మండలంలో పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరు ఎక్కువ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిడితే వాళ్లకి మండల అధ్యక్ష పదవి దక్కుతుంది అనే ఆలోచనతో మా పార్టీపై విమర్శలు చేస్తున్నారు .. ఒక గ్రూప్ ప్రెస్ మీట్ పెట్టి ఖబడ్దార్ అంటారు.. ఇంకొక గ్రూపు ప్రెస్ మీట్ పెట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కరికైనా కొత్త పెన్షన్ ఇచ్చారా ! గతంలో ఇచ్చిన కొన్ని పెన్షన్లని ఏదో సాకులతో కొన్ని తీసేశారు... మన మండలంలో పెద్ద సీతనపల్లిలో కాళ్ల వాపు వ్యాధి వస్తే మేము పక్షపాతం చూయించి ఒకరికి డబ్బులు రాకుండా చేశామని చెప్తున్నారు... అసలు ఆ మనిషి హాస్పిటల్ కి వెళ్ళటం కానీ హాస్పటల్ రికార్డుల్లో నమోదు కాకుండా ఉండటం వలన అతనికి డబ్బులు రాలేదు...2014 సంవత్సరం నుంచి కూడా చాలామంది కాళ్ళ వాపు వ్యాధులతో విఆర్ పురం మండలంలో మన మండలంలో చనిపోయారు. అప్పుడు ఏనాడైనా ప్రభుత్వంతో నష్టపరిహారం ఇప్పించగలిగారా మేము ఇప్పిస్తే పక్షపాతం అంటారా అలా అయితే ఉలుమూరులో కూడా మేము టిడిపి కార్యకర్తకి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరిగింది. ఇక సీఎం రిలీఫ్ ఫండ్ గురించి ఏదో గొప్పగా మేమే ఇప్పించామని చెప్తున్నారు. ఒకసారి ఆన్లైన్లోకి వెళ్లి ఎవరు ఎంతమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించారో చూస్తే తెలుస్తుంది... 813 కోట్లు ఇచ్చామని చెప్తా ఉన్నారు పోలవరం డబ్బులు మన నాలుగు మండలాల్లో... లేదా మన మండలంలో ఎవరికైనా పోలవరం డబ్బులు ఇచ్చారా.. ఇదిగో ఎకౌంట్లో పడతాయి అదిగో అకౌంట్ లో పడతాయి అని చెప్పి ప్రజల దగ్గర నుంచి అప్లికేషన్లు తీసుకుంటూ ప్రజల యొక్క సగం డబ్బులు జిరాక్స్ లకే ఖర్చు పెట్టిస్తున్నారు.... ఇక ఎన్నికలకు ముందు మీ నాయకులే శిరీష దేవి భర్త అవినీతిపరుడని ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడని మీ నాయకులు చేసిన వీడియోలు మీరు చూడలేదా.... అంటే మీ నాయకులు చెప్పింది నిజం కాదా.... ఎమ్మెల్యేగా గెలిచేసరికి మాటలు మారుతాయా... అప్పుడు ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేసిన నాయకులే ఇప్పుడు టిడిపి నాయకులుగా చలామణి అవటం లేదా.... ఇవన్నీ వాస్తవాలు కాదా... ఈరోజు విలీన మండలాల్లో 32 గ్రామాలని 41.5 కాంటూర్లో చేర్చింది మా ప్రభుత్వం, మా ఎమ్మెల్సీ అనంత బాబు మా ఎమ్మెల్యే ధనలక్ష్మి కాదా ఇవాళ చింతూరు పట్టణంలోని ప్రజలు పోలవరం డబ్బులు వస్తే తీసుకుంటున్నారు అంటే దానికి కారణం మా ఎమ్మెల్సీ అనంత బాబు మా ఎమ్మెల్యే ధనలక్ష్మి ప్రభుత్వంతో మాట్లాడి 41.5 కాంటూరు లో మేము చేర్పించడం కాదా... ఇంకా చాలా గ్రామాలు 41.5 కాంటూరు లో కలపమని అడుగుతున్నారు మీకు చేతనైతే ఆ గ్రామాల్ని 41.5 కాంటూర్ లో కలపండి. విలీన మండలాల ప్రజలకి డయాలసిస్ కేంద్రం ఇక్కడ లేక ఇబ్బంది పడుతుంటే డయాలసిస్ కేంద్రాన్ని పెట్టించింది మా ప్రభుత్వం కాదా... మా ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడింది. ధనలక్ష్మి మాట్లాడలేదు అని చెప్పటం అర్ధరహితం. అప్పటి రికార్డులు తీసి చూసుకుంటే ఎవరికైనా అర్థమవుతుంది. మాటలే కదా ఎలా చెప్పినా చెల్లుబాటు అవుతుంది అనుకుంటే ఎవరు ఏం చేయలేరు... మా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఉన్నప్పుడు నెలకి ఎన్నిసార్లు గ్రామాలకు వచ్చేవాళ్ళు మీ ఎమ్మెల్యే గెలిచిన దగ్గర నుంచి ఎన్ని సార్లు గ్రామాలకు వచ్చారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడండి.. ఇకనైనా మా పార్టీపై విమర్శలు మాని ప్రజలకు మీరు ఏమి హామీలు ఇచ్చారు వాటి అన్నిటిని అమలు చేయాలని ఒక్క హామీ రెండు హామీలు అరకొరగా ఇచ్చి... అన్ని ఇచ్చేసాం అని చెప్పుకుంటున్న మిమ్మల్ని చూస్తే జాలేస్తుంది... ఇప్పటికైనా విమర్శలు మాని చింతూరు మండల అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు... ఈ కార్యక్రమంలో చింతూరు జడ్పిటిసి చిచ్చడి మురళి... ఎంపీపీ సవలం అమల.. సర్పంచ్ ముచ్చిక నాగార్జున, మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జిక్రియ, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ వై రామలింగారెడ్డి, నాయకులు కోట్ల కృష్ణ, ఎస్కే ఖాదర్ షరీఫ్ , షహెన్షా(పండు),కాకా సీతారామయ్య , కుర్సం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జీవన సరళిపై పెద్దఎత్తున ప్రచారం

జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్లాస్టిక్ రహిత జీవన సరళిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నో ప్లాస్టిక్ జోన్ పై గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జేసీ ఎస్.ఎస్.శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తదితరులతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత జీవన సరళిపై జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు స్వస్తి పలకాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులను (క్లాత్ బ్యాగ్స్) వినియోగించాలని పిలుపునిస్తూ, గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగంవలన కలిగే అనార్థాలు, పర్యావరణంలో కలిగే మార్పులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, నో ప్లాస్టిక్ జోన్లపై ప్రజలకు చైతన్యం కలిగించాలని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించండి : సిఐటియు

విశాలాంధ్ర-అనంతగిరి : అరుకు కేకే లైన్లో పనిచేస్తున్న ట్రాక్ మెన్ కాంట్రాక్ట్ కార్మికులకు, స్టేషన్లో పనిచేస్తున్న శానిటేషన్ ఇతర ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26,000 చెల్లించాలని ఏపీ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు ఈ మేరకు శనివారం అనంతగిరి. సి ఐ టి యూ కార్యాలయంలో యూనియన్ జిల్లా కార్యదర్శి సన్యాసిరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఆ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు రైల్వే బోర్డు ఇచ్చిన జీవో ప్రకారం కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారని తెలిపారు తక్షణం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ తక్షణం రద్దు చేయాలని నాలుగు కోడ్స్ అమ్మని జరిగితే కార్మికులకు ఎటువంటి భద్రత ఉండదని తెలిపారు. కేకే లైన్లో పని చేస్తున్న ట్రాక్ మైంటెన్స్ కార్మికులకు సేఫ్టీ మెటీరియల్స్ సప్లై చేయాలని ప్రస్తుత ఇస్తున్న వేతనాలు పెంచాలని తెలిపారు. రైల్వే స్టేషన్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు కనీసం 26000 చెల్లించాలని రైల్వే రన్నింగ్ రూమ్ లో పని చేస్తున్న కార్మికులకు స్కిల్ లేబర్ కింద గుర్తించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల అందరి సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడాలని అందుకు యూనియన్ ని భలే పతం చేయాలని తెలిపారు పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు రోజురోజుకు మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని తగిన విధంగా వేతనాలు పెరగడం లేదని అందుకు కార్మికులు ఆర్థికంగా చదివిపోతున్నారని అప్పులు ఊపులో చిక్కుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు దామోదర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కిలోముస్య, రైల్వే యూనియన్ నాయకులు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధగా ఉన్నా, ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

సర్పంచ్ లలిత

విశాలాంధ్ర-చింతపల్లి: సచివాలయ సిబ్బంది బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్లడం బాధాకరమైనప్పటికీ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత, వైకాపా నాయకుడు సింహాచలం, కూటమి పార్టీలకు చెందిన నాయకులు అన్నారు. మండలంలోని చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలోని సచివాలయం 1,2 లలో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా బదిలీలపై ఇతర మండలాలకు వెళుతున్న 1, 2 సచివాలయాలకు సంబంధించిన ఉద్యోగులకు సచివాలయం వన్ లో శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విది నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలే ఉద్యోగులకు ఉన్నతమైవ గుర్తింపునిస్తాయన్నారు. ఉద్యోగులు గా భాధ్యతలు చేపట్టిన నాటి నుండి వివిధ రూపాలలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించటంలో సచివాలయ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే క్రమంలో ప్రజలకు అందించిన సేవలే, ఉద్యోగులకు ప్రత్యేక మైన గుర్తింపు ఇస్తాయని, ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయశాంతి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ఉద్యోగులు, అందరి సహకారంతో పంచాయతీకి, పేరు వచ్చేలా సేవలు అందించటమే కాకుండా సచి వాలయంలో ప్రజలకు అవసరమైన పౌర సేవలు అందించటంలో శక్తివంచన లేకుండా కృషి చేసిన సిబ్బంది అందరూ ఒకేసారి బదిలీ కావడం బాధ కలిగిస్తుందన్నారు. బదిలీ అయిన ఉద్యోగులు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు ఈ పంచాయతీలో ప్రజలందరితో కుటుంబ సభ్యుల వలే సేవలందించామని అందరి సహకారంతో పని చేయడం వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని సచివాలయ ఉద్యోగులంతా భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా సచివాలయం 1,2 పరిధిలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఉద్యోగులకు సర్పంచ్ లలిత, ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, వైకాపా నాయకులు సింహాచలం, పంచాయతీ కార్యదర్శి(డిడిఓ) వెంకటరమణ ఆధ్వర్యంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పంచాయతీ వార్డ్ సభ్యులు, బదిలీపై వెళ్తున్న సచివాలయం ఉద్యోగులను పుష్పగుచ్ఛాలు అందించి దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, వైకాపా మండల మాజీ అధ్యక్షుడు మోరి రవి, మత్స లింగం, తెదేపా సీనియర్ నాయకుడు దేవూరి వెంగళయ్య, గొల్లోరి మంగు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరుడ వీరబాబు, గంగన్న దొర, గ్రామ కమిటీ అధ్యక్షుడు మధు, నాగేశ్వరరావు, పెసా కమిటీ అధ్యక్షుడు రాజారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లకే వెంకటరమణ, 1,2 సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది, అధిక సంఖ్యలో వైకాపా, కూటమి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తారా?

విశాలాంధ్ర-కొమరాడ: కూటమి నాయకుల శనివారం మాదలంగి గ్రామంలో కూటమి నాయకులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిఎం వలస మండలం కి చెందిన మణి అనే వైయస్సార్సీపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ సామాజిక మాధ్యమం లో కురుపాం శాసన సభ్యులు శ్రీమతి జగదీశ్వరి పై చేసిన అనుచిత వ్యాఖ్య లు ను తీవ్రం ఖండిస్తున్నాము వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ మణి అనే ఆమె ను జి.ఎం.వలస పోలీస్ లు పిలిచి విచారించడం జరిగిన దానిని మాజీ మంత్రి శ్రీమతి పుష్పశ్రీ వాణి ఇలాంటి పోకడలు ఖండించకుండా , ప్రెస్ మీట్ లు పెట్టి సమర్థించడం వలన వీటి వెనుక మాజీ మంత్రి ఉండి ఇలాంటివి ప్రోత్సహిస్తున్నారు అనిపిస్తుంది. మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యం ను పోలీస్ ల ను పెట్టి కాలరస్తారా అంటున్నారు, దానికి మేము ఒక్కటే చెబుతున్నాం. భారత రాజ్యాంగం లోఆర్టికల్ 19(2) ఏమి చెబుతుంది అన్నది మీరు ఉప ముఖ్యమంత్రి గా గత ప్రభుత్వం లో పనిచేశారు. మీకు తెలిసే ఉంటుంది.వాక్ స్వాతంత్ర్యం అనేది ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా , స్వీయ నియంత్రణ తో మాట్లాడాలి. ఇతరులను కించపరిచి,మాట్లాడేటప్పుడు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవచ్చు అని భారత రాజ్యాంగం చెబుతుంది. అది మరిచి పోయి మీరు పోలీస్ అధికారులను, కూటమి నాయకులు ను బెదిరించడము తగదు అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము. అలాగే మీరు, మీ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా యాక్టివిస్ ల కోసం కోర్టు ల కి వెళతాం అంటూ,మాట్లాడుతున్నారు. పోలీస్ లు గానీ, కోర్టు లు గాని సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రాప్తి కి సామాజిక మాధ్యమాల్లో, అనుచిత పోస్టలపై, దేశం అంతా చర్యలు తీసు కుంటున్నాయి అన్నది మీకు తెలిసినా ,కేవలం అదేదో ఇక్కడే జరుగుతున్నట్లు మీరు రాజకీయ లబ్ది కోసం, బురద జల్లుతున్నారు.గతంలో మీరు గడప గడప కి వెళ్లినప్పుడు అభివృద్ధి పై ప్రశ్నిస్తే పోలీస్ లను పెట్టి బెదిరించడము వాస్తవం కాదా,! అలాగే హాస్టల్ విద్యార్థులు పాము కరిచి మరణిస్తే వారి కుటుంబసభ్యులు ను పోలీస్ లను పెట్టి బెదిరించడము వాస్తవం కాదా! మీ వైఫల్యం నుండి ప్రజలు ను డైవర్ట్ చేయడానికి, స్థానిక శాసన సభ్యులు జగదీశ్వరీ పై న మీరు చేస్తున్న అసత్య ఆరోపణలు ను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయాలు లో వ్యక్తిగత విమర్శలుకు తావులేదు. మీరు కురుపాం శాసన సభ్యురాలు జగదీశ్వరీ పై చేస్తున్న వ్యక్తిగత విమర్శలు వెనుకకు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో కొమరాడ మండల టీడీపీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు, కురుపాం ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్,కొమరాడ జనసేన మండలం కన్వీనర్ శ్రీకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.నాయడు, బీజేపీ కన్వీనర్ ద్వారపురెడ్డి సురేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

విశాలాంధ్ర-సీలేరు: సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ హెచ్ 176 సీఐటీయు ఆధ్వర్యంలో ఏపీ జెన్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓఅండ్ఎం డివిజన్కు వినతిపత్రం అందజేశారు. హైయర్ వెహికల్లో డ్రైవర్లుగా పనిచేస్తున్న కనీస వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయలేదన్నారు. రావలసిన బెనిఫిట్స్ ఫెయిడ్ హాలిడేస్ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. త్వరలో ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రీజనల్ సెక్రటరీ చింతా రాంబాబు, సిఐటియు రీజనల్ ప్రెసిడెంట్ ఎస్కె.సుభాన్, బ్రాంచ్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణరావు, బ్రాంచ్ సెక్రటరీ టి.విష్ణుకుమార్, సీఐటీయూ కోఆర్డినేటర్ ఎంవి.రమణ, భాస్కర్, ఎస్.రాము పాల్గొన్నారు.

గిరి గ్రామాల ప్రజలు సిమెంటు రహదారులను సద్వినియోగం చేసుకోవాలి

లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి



విశాలాంధ్ర-చింతపల్లి: గిరి గ్రామాలకు కల్పిస్తున్న సిమెంటు రహదారు లను సద్వినియోగం చేసుకోవాలని లమ్మసింగి పంచాయతీ సర్పంచ్ కొర్ర శాంతి కుమారి అన్నారు. పంచాయతీ పరిధిలోని వాడగెడ్డ గ్రామం లో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలోని గిరి గ్రామాలలో ప్రభుత్వాలు కల్పిస్తున్న సిమెంటు రహదారి నిర్మాణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు వి. రాజు కుమార్, వి జయ, పిసా కమిటీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ రఘునాథ్, మాజీ ఎంపీటీసీ గిరిబాబు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మన్యంలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం తోరికవలస గ్రామము, కోడిశా పంచాయతీ, పార్వతీపురం , మన్యం జిల్లా లో ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం శనివారం నిర్వహించడమైనది, ఈ మెడికల్ క్యాంపు లో డా. శ్రీనివాస్ (ఏ.పి. స్టేట్ మెడికల్ ఆఫీసర్) మాట్లాడుతూ ప్రతినెలా 19 తారీకులో ఈ గ్రామంలో మెడికల్ క్యాంపు ఉంటుందని అన్నిరకాములైన సాధారణ వ్యాధులకు ఇక్కడే మందులివ్వడం జరుగుతుందని, పెద్ద, పెద్ద, రోగములకు విశాఖపట్నం తీసుకెళ్లి ఉచితంగా వైద్యం చేయించడం జరుగుతుందని, అలాగే పుట్టినరోజు సందర్భంగా గాని, పెళ్లిరోజు సందర్భంగా గాని, ఎపిడిమిక్ సీజన్లో గాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మొత్తంలో, గిరిజనక్షేత్రంలో ఎక్కడైనాసారే మమ్మల్ని సంప్రదిస్తే మెడికల్ క్యాంప్స్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని,, 20రోజులు ముందుగా చెప్పాలని చెప్పారు, ఈ క్యాంపులో, పాలక మురళి, అరిక రామకృష్ణ, ఆశ వర్కర్స్, పాలక రమేష్ మాస్టర్, అరిక గౌరీ ఉపాధ్యాయని, పాలక.సుమలత, పాల్గొన్నారు, ఈ క్యాంపులో 93 మంది పేషెంట్సకి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

వార్షిక తనిఖీలో పాల్గొన్న విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

విశాలాంధ్ర-పార్వతీపురం: వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంనకు విచ్చేసారు.డిఐజి గోపినాథ్ జట్టిని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి గారు స్వాగతం పలికి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వు పోలీసులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గార్డు నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం, పోలీసు కార్యాలయం, డిసిఆర్బి,స్పెషల్ బ్రాంచ్, పాస్ పోర్టు విభాగాలను సందర్శించి రికార్డులు నిర్వహణను క్షుణ్నంగా పరిశీలించారు. అనంతరం, జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు,వివిధ రకాల విధులు నిర్వహించే కార్యాలయ అధికారులు,సిబ్బంది వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకొని,వారు నిర్వహించే వివిధ రికార్డులను,పోలీసు సిబ్బంది అర్జీలు ,ఉన్నత పోలీసు అధికారులు,కార్యాలయాలతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరములను,రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన స్టోర్ ఆర్టికల్స్ వివరాలు , రికార్డులు డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా జిల్లా నేర రికార్డు బ్యూరో, స్పెషల్ బ్రాంచ్,పాస్ పోర్టు సెల్ అధికారులు, సోషల్ మీడియా,సైబర్ సెల్ విభాగాలలో విధులు నిర్వర్తించే సిబ్బంది అందరిని వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకొని, ప్రతీ రికార్డులను పరిశీలించి, , అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. జిల్లా సాయుధ దళాల ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల పని తీరు,ఆయుధాలు,రికార్డులు, మోటారు వాహనాలు, ఉపయోగం,నిర్వహణ, వాటి పని తీరు, రికార్డులు నిర్వహణ తనిఖీ చేసి జిల్లా పోలీసుల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను డిఐజి గోపినాథ్ జట్టి అడిగి తెలుసుకొని, విధులు నిర్వహణ, పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేసారు. పోలీసుల సంక్షేమానికి పోలీసుశాఖ చేపడుతున్న కార్యక్రమాలను,పోలీసు సిబ్బంది, కార్యాలయం సిబ్బంది పనితీరు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి డిఐజి గోపినాథ్ జట్టికి క్షుణ్ణంగా వివరించారు. ఈవార్షిక తనిఖీల్లో జిల్లా ఎస్పీతోపాటు ఏఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఎఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, డిపిఓ ఏఓ సతీష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ రంఘనాథం, డిసిఆర్బి సిఐ ఆదాం, సోషల్ మీడియా,సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, శ్రీనివాసరావు మరియు డిపిఓ, ఎస్బీ, డిసిఆర్బి, సైబర్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

22న శాఖాంబరి దేవి అవతారం లో సంబర పోలమాంబ అమ్మవారు

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయం లో శ్రీ పెద్ద పోలమాంబ అమ్మ వారికి, చదురుగుడి పోలమాంబ అమ్మవారికి, వనం గుడి శ్రీ పోలమాంబ అమ్మవార్లకు ఆషాడ మాసం సందర్భంగా తే 22వ 7-2025 మంగళవారం ఉదయం 9 గంటలకు శాఖాంబరి అమ్మవారి ఉత్సవము అనగా వివిధ రకాల కూరగాయలు పళ్ళు వగైరాలతో అలంకరించి వైభవంగా జరుపబడును. కావున భక్తులు యావన్మంది విచ్చేసి శ్రీ శాఖాంబరి దేవిగా పూజలందు కుంటున్న శ్రీ అమ్మవార్లను దర్శించి అమ్మవారి ప్రసాదం స్వీకరించి అనుగ్రహం పొందవలసిందిగా కోరుచున్నాముశ్రీ అమ్మవారి శాఖంబరి ఉత్సవమునకు అందరూ తప్పకుండా విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శిం చుకుని అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరుచున్నాను సంబర పోలమాంబ అమ్మవారి ఆలయం. కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు.

కష్టానికి దక్కిన ఫలితం

చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా మొట్టడం శరభన్నదొర

విశాలాంధ్ర-జికె వీధి : చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా మొట్టడం శరభన్నదొర నియమితులయ్యారు. ప్రస్తుతం నెల క్రితం రింతాడ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు గా టీడీపీ నియమించింది. పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఇతని సేవలను గుర్తిస్తూ కూటమి ప్రభుత్వం చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించింది. కూటమి ప్రభుత్వం గురువారం విడుదల చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీలలో చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా మొట్టడం శరభన్న దొర చోటు దొరకడం శుభ పరిణామం. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి తనను చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించిన మాజీ ఎమ్మెల్యే పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరిలతో పాటు తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానని అతను ఈ సందర్భంగా తెలిపారు.

ప్రతీగ్రామం ఓడిఎఫ్ ప్లస్ కావాలి

కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రతి గ్రామం బహిరంగ మలవిసర్జన రహిత (ఓడిఎఫ్ ప్లస్) గ్రామం కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై శనివారం సాయంత్రం జిల్లా అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆయన అన్నారు. బహిరంగ మలవిసర్జన వలన గ్రామాల్లో అనారోగ్యకర పరిస్థితులు తలెత్తుతున్నాయని గ్రహించాలని ఆయన పేర్కొన్నారు. పరిసరాలు, తాగునీరు, వాతావరణం కలుషితం అవుతాయని ఆయన చెప్పారు. వర్షాకాలంలో వీటి ప్రభావం అధికంగా ఉంటుందని తద్వారా అతిసారం వంటి వ్యాధులు ప్రభలుతాయని ఆయన తెలిపారు. ఓడిఎఫ్ ప్లస్ కు ప్రతి పౌరుడు నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బహిరంగ మలవిసర్జన రహిత పరిసరాలకు సహకరిస్తామని డిక్లరేషన్ ఇవ్వాలని ఆయన సూచించారు. మరుగుదొడ్లులేని కుటుంబాలకు మరుగుదొడ్ల నిర్మాణాలు మం జూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారి గుంతలు పూడ్చే పనులు జరుగుతున్నందున ప్రజలు వాహనాల మీద వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. మీడియాలో ప్రచురితం అయ్యే వార్తలపట్ల స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె మల్లిఖార్జున రావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్బ కొండలరావు, జిల్లా విద్యా శాఖ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరాజు ను పరామర్శించిన వైసీపీ మండల నాయకులు

విశాలాంధ్ర-వీ.ఆర్.పురం: మండల కేంద్రం లోని రామవరం పంచాయతీలోని కొప్పెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కారం సీతారామయ్య కుమారుడు కారం సింగరాజు వారం రోజులక్రితం కాలేజీ పనిమీద మారేడుమిల్లి వెళుతుండగా తులసి పాక గాట్ రోడ్ లో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ప్రమాదా నికి గురై బైక్ పై నుండి కింద పడటంతో కాలు విరిగిందని తెలియడంతో వెంటనే సింగరాజు ను భద్రాచలం లో ఓ ప్రవేట్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేపించుకొని ఇంటికి తీసుకువచ్చారని సమాచారం తెలియడంతో సింగరాజు ని శనివారం వైసిపి మండల నాయకులు ఆయన ఇంటికి రామవరం గ్రామపంచాయతీ పరిధి లోని కోప్పల్లి గ్రామం వెళ్లి పరామర్శించారు. కార్యక్రమం లో చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, ఆర్ టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికారప్రతినిధి చిక్కాల బాలకృష్ణ చింతరేవుపల్లి పిసా అధ్యక్షులు కోటం జయరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల వెంగళరావు స్థానిక కార్యకర్తలు సోడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రమ తక్కువ ఫలితం ఎక్కువ ...

జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మండలంలోని అలమండ పంచాయతీ మరువాడ గ్రామంలో ఎర్ర సత్యనారాయణ క్షేత్రంలో, మండల వ్యవసాయలి అధికారిణి ఆర్ విజయభారతిలి ఆధ్వర్యంలో ఒక ఎకరా విస్తీర్ణంలో 10 కేజీల వరి విత్తనాలు మరియు నవధాన్యాలయిన మినుములు, పెసలు, ఉలవలు, గోంగూర, తోటకూర, నువ్వులు మొదలగు విత్తనాలు మిశ్రమం డ్రం సీడర్ సాయంతో వేయించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా రైతులతో డి సీ ఎమ్ ఎమ్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కూలీలు కొరత ఉన్న నేపథ్యంలో తక్కువ శ్రమతో, తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలో,ఎక్కువ దిగుబడులు సాధించడానికి ఈ డ్రమ్స్ సీడర్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని కొద్దిరోజుల తరువాత ఇంటికి సరిపడిన ఆకుకూరలు ఉపయోగించుకోవడం జరుగుతుందని మిగతా నవధాన్యాలు కుళ్ళిపోయి సారవంతంగా మారి ప్రధాన పంట వరికి కావలసిన అన్ని రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా లభించడంతోపాటు కలుపు నివారణ కూడా జరుగుతుందన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలను నాటడానికి సహాయపడుతుందని, విత్తనాలు సమానంగా నాటబడతాయని దీనివల్ల పంట దిగుబడి పెరుగుతుందన్నారు.ఇది వరుసలలో విత్తనాలు నాటడానికి వీలు కల్పిస్తుందని ఇలా చేయడం వలన పంట 15 రోజులు ముందు పంట కోతకు వస్తుందన్నారు. రైతులందరూ తమ యొక్క విస్తీర్ణంలో శ్రీ పద్ధతి లేదా డ్రం సీడర్ సాయంతో వరి వేసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం అల్లువాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ బి. పరిశినాయుడు ఆధ్వర్యంలో పది రకాల ఆకులు,మరియు మూత్రంతో దశపర్ని కషాయం తయారు చేయడం జరిగినది. ఈ సందర్భంగామండల వ్యవసాయాధికారిణి ఆర్. విజయభారతి మాట్లాడుతూ పంటలకు పురుగులు తెగుళ్లు వచ్చిన తర్వాత కషాయాలు ద్రావణాలు వాడినచో అంతగా ఉపయోగం ఉండదని, ముందస్తు జాగ్రత్తగా కషాయాలు ద్రావణాలు తయారు చేసుకుని నిల్వ చేసుకుని ముందుగా పిచికారి చేయడం వల్ల ఏ విధమైన పురుగులు తెగుళ్ల ఆశించకుండా ఎక్కువ దిగుబడులు సాధించడానికి అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ బి. శ్రీరామ్, సీహెచ్.లక్ష్మణ్, వై. కృష్ణ , పోలినాయుడు రైతులు గోపాలరావు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర, గుమ్మలక్ష్మిపురం: ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మిపురం: ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి, రోడ్డు సౌకర్యం తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ప్రభుత్వ ఉద్యోగి ని వేధిస్తున్న ఇన్‌ఛార్జి డీడీ రజిని ఆగడాలకు అడ్డుకట్ట వేయండి

- పాడేరు ఐటీడీఏ ఇంచార్జ్ డీడీ రజని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి కాసులమ్మ, రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి: ప్రభుత్వ ఉద్యోగిని వ్యాపారం రొంపిలో దించి అధికార దుర్వినియోగానికి పాల్పడి రైతులకు చెల్లించాల్సిన 13.50 లక్షలు చెల్లించకుండా ఎగనామం పెట్టేందుకు ప్రయత్నం చేసిన పాడేరు ఇంచార్జ్ డీ డీ రజని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలని దండకారణ్య విమోచన సమితి (డిఎల్ఓ) రాష్ట్ర కార్యదర్శి కవడం కాసులమ్మ,, రాష్ట్ర కోఆర్డినేటర్ కాగి వెంకాయ్యమ్మ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రూప్ 2 ఉద్యోగి అయిన వాచ్ మెన్ ఉదయ్ ని గ్రూప్ వన్ ఉద్యోగి అయిన పాడేరు ఐటిడిఏలో ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్ .రజని తన వద్ద వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న ఆదివాసీ ఉద్యోగైన ఉదయ్ ని మాయమాటలు చెప్పి కాఫీ, మిరియాలు వ్యాపార రొంపిలో దింపి అధికార దుర్వినియోగానికి పాల్పడి రైతులకు చెల్లించాల్సిన 13.50లక్షలు చెల్లించకుండా ఎగనామం పెట్టడానికి కూడా వాచ్ మేన్ ఉదయ్ ని వాడుకోవడానికి చేసిన ప్రయత్నం వికటించడంతో తీవ్ర వేధింపులకు పాల్పడుతున్న రజనిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు. బాధితుడిచ్చిన పిర్యాదు మేరకు ఆ విషయాన్ని దండకారణ్య విమోచన సమితి బయటపెట్టిందని భరించలేక రగిలిపోతున్న రజని కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులతో బెదిరింపు చర్యలకు పాల్పడటమే కాకుండా, కొంత మంది ఉపాధ్యాయ సంఘ నాయకులను ఉదయ్ వద్దకు పంపించి బెదిరించి లాబీయింగ్ లకు పాల్పడుతున్నట్టు తమ వద్ద సమాచారం ఉందన్నారు. రజని మహిళా ఉద్యోగ అనుచరులు కూడా ఉదయ్ కి ఫోన్ చేసి తియ్య తియ్య గా మాట్లాడుతూనే ఉద్యోగం పోతుందని బెదిరి స్తున్నారని, వీటన్నిటిని దండకారణ్య విమోచన సమితి నాయకత్వం గమనిస్తుందన్నారు. వారి బాగోతం త్వరలోనే బయట పెడతామని, అక్రమార్కురాలు రజనిని వెనకేసుకొస్తున్న వారి భరతం పడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. గ్రూపు వన్ స్థాయి ఉద్యోగిగా ఉన్న రజని ఒక దోపిడీ దొంగని దండకారణ్య విమోచన సమితి మొదటినుండి ఆరోపిస్తూనే ఉందని, ఆ విషయం ఈ రోజు ఆధారాలతో రుజువయ్యిందన్నారు. ఐనప్పటికీ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, కొంతమంది గిరిజన ఉద్యోగులు ఆమెకు కొమ్ముకాయటం సిగ్గు చేటని విమర్శించారు. గడచిన ఎనిమిదేళ్లుగా పాడేరు, హుకుంపేట మండలాల్లో ఏ టి డబ్ల్యూ ఓ గా పనిచేస్తూ పాడేరు ఐటీడీఏ లో రెండు దఫాలుగా ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసి బదిలీ అయినా అడ్డదారిలో వ్యాపారాలకు అలవాటు పడిన ఈమెను ఎందుకు డిప్యూటీ డైరెక్టర్ గా కొనసాగిస్తున్నారని సంబంధిత ఉన్నతాధికారులను ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. గతంలో ఆమే ఆగడాలను సాక్ష్యాధారాలతో అధికారులకు నివేదించినా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో నేడు ఆమె అక్రమాలు తీవ్రమయ్యాయని, అందులో భాగంగానే బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగినని మరచి మరింత బరితెగించి ఏకంగా 73లక్షలతో తన వద్ద పనిచేసే ఆదివాసీ ఉద్యోగి వాచ్ మెన్ ఉదయ్ చేత వ్యాపారం చేయించి అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న డీ డీ రజని అధికార దుర్వినియోగానికి పాల్పడటం ఎంతవరకు సమంజసమని, 73 లక్షలు ఆమెకు ఎలా వచ్చాయన్న విషయంపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పాడేరు ఐటీడీఏ లో ఇంచార్జి డీ డీ గా పని చేస్తూ ఇటువంటి ఆగడాలకు అలవాటు పడిన ఈమె నేడు ఏ టి డబ్ల్యూ ఓ గా గుమ్మ లక్ష్మిపురం బదిలీ అయినప్పటికీ మళ్ళీ పాడేరులో ఇన్చార్జి డిడి గా కొనసాగడానికి పైరవీలు చేస్తుండడం దారుణమని, పట్టపగలు సిగ్గు లజ్జ విడిచి ఆదివాసీ ప్రజలను, విద్యార్థులను, ఉద్యోగులను దోచుకుంటున్న ఈమెను తక్షణమే పాడేరు ఐటీడీఏ ఇన్చార్జి డిడి బాధ్యతల నుంచి తొలగించి, సమగ్ర విచారణ జరిపించి ఆమే పై చట్టపరమైన చర్యలు తీసుకుని, అరెస్టు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాసా కార్యక్రమం

విశాలాంధ -పార్వతీపురం: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిం చడంలో ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది.తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా చేసేందుకు డస్ట్ బిన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ప్లాస్టిక్ ను నిషేదిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలద్వారా ప్లాస్టిక్ రహిత సమాజానికి నాంది పలకాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి శాంతికుమారి, ఎన్‌సిసి కెప్టెన్ గుప్తా, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, క్యాడెట్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సాసా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీడీఓ ,డిప్యూటీ ఎంపీడీఓలు

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం లోనూ కార్యా లయ ఆవరణలోను పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లే కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మలు స్వయంగా చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరివేసి వాటిని చెత్త సంపద కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. మండలంలోని 35 గ్రామపంచాయతీలు మూడవ శనివారం నాడు కార్యక్రమాన్ని దిగ్విజంగా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల సర్పంచులు పంచాయతీలు కార్యదర్శిలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్ పర్సన్ గౌరీ కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : పార్వతీపురం నూతన ఏఎంసీ చైర్ పర్సన్ బాధ్యతలు చేపట్టనున్న మండలంలోని నర్సిపురం గ్రామానికి చెందిన గొట్టాపు గౌరీ వెంకటరమణ దంపతులను అభినందనలు వెలువ కొనసాగుతోంది. శనివారం స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సెక్రటరీ, సిబ్బంది రిటైర్డ్ టీచర్స్ వచ్చి గొట్టాపు గౌరీ, వెంకటరమణ దంపతులకు కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించిశాలవతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. స్వగ్రామంలోని తన నివాసంవద్ద వెళ్లి ఏఎంసీ చైర్పర్సన్ గొట్టాపు గౌరీని నేరుగా కలుసుకున్నారు. అనంతరం ఏఎంసీ సిబ్బంది మరియు రిటైర్డ్ టీచర్స్ మాట్లాడుతూ.. రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తులకు వ్యవసాయ రంగానికి దృష్టి సారిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే ఆమె యొక్క లక్ష్యం అని అన్నారు. ఇంతకుముందు గొట్టాపు గౌరీ మాజీ వైస్ ఎంపీపీగా రాజకీయ రంగంలో రాణిస్తూ అనేక సేవలు కార్యక్రమాలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటారని గుర్తు చేసుకున్నారు. ఏఎంసీ చైర్మన్ మహిళలకు దక్కడం ఎంతో గర్వకారణమని దీని వెనక ఎమ్మెల్యే యొక్క కృషి ఎంతో ఉందని అన్నారు.

టీడిపి పాలనలో చేసిన అభివృద్ధి వైసిపి నాయకులకు కనిపించడం లేదా?

విశాలాంధ్ర -వెూతుగూడెం: చింతూ రు మండలం లోని నెలకోటలొ సుపరి పాలనలో తొలి అడుగులులొ టీడిపి నాయకులు జహంగీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరుకు టీడిపి ప్రభుత్వం ఇచ్చిన అభివృద్ధి పథకాలు వైసిపి నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు? ప్రజలకు ఇచ్చిన మాట టీడిపి ప్రభుత్వం, తమ నాయకుడు చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని, తమ రంపచోడవరం యం యల్ ఏ మిరియాల శిరీష దేవి, తమ నాయకుడు మతం విజయభాస్కర్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకొని పోతుందని, ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జహంగీర్ విమర్శించారు. గత టీ డి పి పాలనలో చింతూరుకు జీవం పోసిందని, మీ వై సి పి ప్రభుత్వం ఏమీ ఇవ్వలే పోయింది మీకు తెలీదా? అని అయన ప్రశ్నించారు. మా టీ డి పి ప్రభుత్వం .చింతూరు కేంద్రంగా ఐటీడిఏ ఏర్పాటుచేసిందని, చింతూరులో సిహెచ్‌సి ఏర్పాటు,చింతూరు లొ ట్రేజరి. జి సిసి పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, 110/33 కెవి సబ్‌స్టేషన్, ఎన్ టీ ఆర్ జలసిరి క్రింద సోలార్ బోర్, మోటార్లు, అనేక మారుమూల గ్రామాలకు రోడ్లు, బ్రిడ్జిలు మంజూరు చేసింది టీ డి పి ప్రభుత్వం, చింతూరు కేంద్రంగా పోలవరం యూనిట్లు ఇలా చాలా ఉన్నాయి. యం వి ఐ కార్యాలయం టీడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రంపచోడవరం యం యల్ ఏ మిరియాల శిరీషదేవి గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి దరఖాస్తు స్వీకరించి వాటిని పరిష్కరిస్తున్నారని, వీలైతే మా యం యల్ ఏ నిర్వహించే గ్రీవెన్స్ కి ఒకసారి వెళ్లాలని సూచించారు. నెలలొ 15రోజులు ప్రజలకు జిసిసి స్టోర్లు అందుబాటు ఉండాలని వాహనాలను తొలగించారు. తప్ప, ఒక్కరోజు ఇచ్చి మానేయటానికి కాదు అని అయన అన్నారు. మీ వైసిపి పాలనలో మన మండలానికి ఏమి తెచ్చారు, ఇచ్చారు చెప్పగలరా.? అని ప్రశ్నించారు. టీడిపి ప్రభుత్వం ఐటీడిఏ లొ పని చేస్తున్న సిబ్బంది, ఐ టీ డి ఏ కు వచ్చే ప్రజలకోసం మినరల్ వాటర్ ప్లాంట్ పెడితే దాన్ని తీసుకెళ్లి హాస్పిటల్ లొ పెట్టి జగన్ బొమ్మ పెట్టి జగనన్న త్రాగు నీరు అని బోర్డు పెట్టుకున్న ఘనత మీ వైసిపి ది. ఒక్కసారి చింతూరులొ టీడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి ప్రజలకు ఎలా ఉపయోగ పడుతుందో. అది టీ డి పి అంటే. ఎన్నికల ప్రచారం లొ ఇచ్చి హామీలు ఒక్కొక్కటి ప్రభుత్వం నెరవేరుస్తుంది. మీ పాలనలో గోతుల మయమైన రోడ్లను ఇప్పటికే దాదాపు బాగు చేసింది. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంది. విమర్శలు మాని అభివృద్ధి ని స్వాగతించండని అన్నారు. ఈ సమావేశంలో జహంగీర్ తో పాటు లక్ష్మణ్,సల్మన్ రాజు, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీ మాడుగులలో ఏపిపిఎస్ఎఫ్ మండల యూనియన్ ఏర్పాటు

విశాలాంధ్ర -జీమాడుగుల: అల్లూరి సీతారామరాజు జిల్లా జీ మాడుగుల మండల ప్రజా పరిషత్ పంచాయితీ కార్యదర్శులు నూతన కార్యవర్గం (ఏపీపిఎస్ఎఫ్) మండల యూనియన్ ఏర్పాటు జరిగింది. జీ మాడుగుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల నూతన(ఏపీపీఎస్ఎఫ్) మండల యూనియన్ అధ్యక్షులుగా ఆర్. రవి శాస్త్రి, ఉపాధ్యక్షులుగా జే .అచ్చం నాయుడు, కార్యదర్శిగా కే. చిన్నం నాయుడు, ఉప కార్యదర్శి గా కే వెంకట్, కోశాధికారి గా ఎం శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా డి విజయరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జి మాడుగుల మండల పంచాయతీ లలో నెలకొన్న సమస్యలపై తక్షణమే చర్యలు చేపట్టి ప్రజా సమస్యలను నెరవేరుస్తామని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని అన్నారు.

సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే బాధ్యత పోలీసులదే ...

జిల్లా అర్థ వార్షిక నేర సమీక్షలో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా అదనప జడ్జి దామోదరరావు, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డిలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యంజిల్లా పోలీస్ కాన్ఫరెన్సు హాల్ నందు శనివారంనాడు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అధ్యక్షతన అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలక్టర్ శ్యాంప్రసాద్,రెండవ అదనపు జిల్లా జడ్జ్ ఎస్. దామోదర్ రావు, పార్వతీపురం ఏఎస్పీ అకిత సురాన, జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రసన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, ఏపిపిలు పాల్గొన్నారు.నేరసమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి గత ఆరునెలల్లో జరిగిన క్రైమ్, సాదించిన పురోగతి, అన్నిశాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ యంత్రాంగం చేపట్టిన చర్యలు గురించి, జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, రేప్‌కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, ఎన్‌డిపిఎస్ కేసులలో రికవరీల గురించి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా డిఐజికు వివరించారు. గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసులులో పెండింగుకు గల కారణాలు, ఎస్ బి డబ్ల్యు లపై సంభందిత అధికారులని డిఐజి అడిగి తెలుసుకొని తగు సూచనలు,సలహాలిచ్చారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం పోలీసుల భాధ్యతన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని,ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని ,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనితెలిపారు. ఎన్‌డిపిఎస్ కేసులో గంజాయికి సంబంధించి ఎన్ బి డబ్ల్యు ముద్దాయిలను ప్రతిగా అరెస్టు చేయాలని, దీనికి సంబంధించి స్పెషల్ టీంలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్స్‌కు ఎంతమంది ఫాలోవర్స్ ఉన్నారో చూసుకోవాలన్నారు. ఎన్కౌంటర్లో గాని సరెండర్లో గాని మావోయిస్టులకు సంబంధించి వివరాలు ఆయా పీఎస్ పరిధిలో గల వారిపై వివరాలు సేకరించి వారి తమ పిఎస్ పరిధిలో నేరస్తులో కాదు సరిచూసుకోవాలన్నారు.స్టేట్మెంట్ రికార్డ్ చేసే ముందు ప్రిలిమినరీ క్వశ్చన్స్ ను అడగాలన్నారు.సైబర్ నేరముజరిగినప్పుడు గోల్డెన్ అవర్ ఎంత ముఖ్యమో, యాక్సిడెంట్ గాని దొంగతనం గాని మర్డర్ గాని నేరం జరిగినప్పుడు అలాంటి గోల్డెన్ అవర్ చాలా ముఖ్యమని ,ఎందుకంటే సంఘటన స్థలంలో ఆగోల్డెన్ అవర్ లోనే కేసుకి సంబంధించిన ఆధారాలు లభిస్తాయన్నారు. సైబర్ నేరాలు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి బాధితులకు డబ్బులు తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టాలని, నిందితుని అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సైబర్,గంజాయి, మహిళలపై జరిగే నేరాలు అరికట్టేలా తీసున్న చర్యలు, శక్తి టీమ్స్ గురించి ప్రజల్లో,యువతలో అవహగన కలిపించాలి. చిన్నపిల్లలు మహిళలు పై జరిగిన ...నేరాలు నమోదు కాకుండా చూడాలన్నారు.ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితోను పోలిస్ డిపార్ట్మెంట్ వారు సమన్వ ఏర్పాటు చేసుకొని రోడ్డు ప్రమాదాలు నివారించాలని,టైం బాండ్ కార్యక్రమం నిర్వహించాలని,ప్రజలతో న్యాయ బద్ధంగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రజలకు మేలు చేసే ఏకార్యక్రమమైనా పోలీసులు ముందుండి జరిపించాలని దిశానిర్దేశం చేశారు.కన్విక్షన్ పెరిగేలా ఏ విధంగా దర్యాప్తు చేపట్టాలి,కొత్త కొత్త సుప్రీమ్ కోర్ట్ జడ్జ్ మెంట్స్ గురించి రెండవ అదనపు జిల్లా జడ్జ్ అధికారులకి తెలియజేసారు. భాదితులకి నష్టపరిహారం సమకూరేలా ఏవిధంగా చర్యలు తీసుకోవాలో వివరించారు. భూవివా దాలు సమస్యలో ఏవిధంగా ముందుకు సాగాలి, ఇతర శాఖల సమన్వయంతో చేస్తున్న చర్యలు జిల్లా కలక్టర్ వివరించారు. అదే విధంగా అనుమతి లేకుండా విద్యాసంస్థల్లో ప్రవేశించడానికి ఎవరికి అధికారం లేదని, వారిని బయటకు పంపరాదని, జిల్లాను ప్రధమంగా నిలిపడానికి అన్ని శాఖల సహకారం, తోడ్పాటు అవసరమని తెలియజేస్తూ, జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, ప్రజల రక్షణకు తీసుకుంటున్న చర్యలు పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్ కు సంబంధించిన గోడ ప్రతులను డిఐజి సమక్షంలో జిల్లా అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాలకొండ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, జిల్లా ఐసిడిఎస్ అధికారి కనకదుర్గ,ఎస్బీ సిఐ రంగనాథం, సైబర్ సెల్ సిఐ శ్రీనివాసరావు, సి సి ఎస్ సిఐ అప్పారావు, ఏఆర్ ఆర్ఐ లు రాంబాబు, నాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, ఏపిపిలు మెడికల్ డిపార్టుమెంటు అధికారులు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు, జిల్లాలోని ఇతరశాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ మత్స్యమడుగులమ్మ ఫోటోగ్రాఫర్ల సమావేశం

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలం శ్రీ మత్స్యమడుగులమ్మ ఫోటో గ్రాఫర్ల యూనియన్ సమావేశం స్థానిక రామాలయం వద్ద శనివారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు జాన్ రాజ్, రామ్ మాట్లాడుతూ మండలంలో ప్రతి ఫోటోగ్రాఫర్‌కి అలాగే ఫోటో స్టూడియోలు నిర్వహిస్తున్న వారికి తప్పనిసరిగా ఐడి కార్డులు ఉండాలని వారన్నారు. ఫోటోగ్రాఫర్ మండలంలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఇటువంటి సమస్యలు వచ్చిన అందరూ కలిసి వారి సమస్య పరిష్కరించుకుందామని, అలాగే మండలంలో ఎక్కడైనా ఎటువంటి శుభకార్యాలకైనా, ఏమైనా కార్యక్రమాలకైనా ఐడి కార్డు లేకుండా ఫోటోలు తీసినట్టైతే అలాంటి వారిపై జరిమానా విధించడం జరుగుతుందని ఈ సమావేశంలో నిర్మానించడం జరిగింది. అలాగే ప్రతి నెల రెండవ శనివారం నాడు మండలంలో ఉన్న ఫోటోగ్రాఫర్స్ అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు. ప్రతి నెల పొదుపు డబ్బులు కట్టుకోవాలని ఈ సందర్భంగా నిర్మానించుకున్నారు.

పునరావాస కాలనీలలో సమస్యలు పరిష్కరించండి

నిర్వాసితుల త్యాగాలకు ఇదా బహుమానం?

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: నిర్వాసిత పునరావాస ముంపు గ్రామాల పేరుతో కాలనీలకు వెళ్లినటువంటి నిర్వాసితులకు ప్రభుత్వం సరైన మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి.పి.యం జిల్లా కమిటీ సభ్యులు,మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. పునరావాస కాలనీలలో ఉంటున్న బాధితుల అభ్యర్థన మేరకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాపవరం, కన్నాయి గూడెం, రామ్ గోపాలపురం పునరావాస కాలనీలలో బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకొని కాలనీలు అంతట కలియ తిరుగుతూ వారు చెప్పినటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని దాదాపు 19 గ్రామాలు పోలవరం మొదటి కాంటూరులో ముంపునకు గురవుతున్నాయి. కొల్లూరు గొందూరు, కొటారుగోమ్ము ,శ్రీరామగిరి గ్రామాల నిర్వాసితులకు నెల్లిపాక దగ్గరలో గల రామ్ గోపాల్ పురం లో, తుష్టివారి గూడెం వారికి కాపవరంలో, ములకపల్లి , కల్తునూరు, ఇప్పూరు, గ్రామాల వారికి కన్నాయిగూడెం లో, ఇసునూరు, రాయిగూడెం వారికి విస్సాపురం, జీడిగుప్ప వారికి కూనవరం మండలం భైరవపట్నంలో పునరావాస కాలనీలు గత ఎనిమిది సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగిందనీ ఈ ప్రాంతంలో గోదావరి వరదలు తట్టుకోలేక చాలా కుటుంబాల నిర్వాసితులు తమ తమ పునరావాస కాలనీలోని ఇళ్లకు వెళ్లి నివసిస్తున్నారని కానీ వారి పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. అనంతరం కాలనీలో నివాసం ఉంటున్నటువంటి కుటుంబాల వారు సిపిఎం పార్టీ బృందంతో మాట్లాడుతూ...కాలనీలలోని వీధులన్నీ రోడ్ల నిర్మాణం కాక బురదమయం అయ్యి ఉన్నాయని. అంగన్వాడి మరియు పాఠశాల భవనాలు నిర్మాణం పూర్తి కాక కాలనీలలో ఉంటున్నటువంటి పిల్లలందరూ వేరే గ్రామాలకు వెళ్లి చదువుకోవడం తప్పడంలేదని, మా గ్రామాల నిర్వాసితు లందరికీ భూమికి భూమి చూపించారు కానీ అట్టి భూమిలో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా జామాయిల్ మొక్కలతో దర్శనమిస్తున్నాయని ,ప్రతి నెల పెన్షన్ కోసం మరియు రేషన్ బియ్యం కోసం విడిచిపెట్టి వెళ్లిన జన్మస్థానాలు అయిన గ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందని పేరుకే ఫ్రీ బియ్యం కానీ వాటిని తెచ్చుకోవడానికి రోజంతా ప్రయాణం దాదాపు 250 రూపాయలు చార్జీల రూపంలో భారం అవుతున్నాయని తెలిపారు. మీ నిర్వాసిత కాలనీల విషయంపై త్వరలోనే జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారిని కలిసి సమస్యలను వివరిస్తామని ప్రభుత్వం ద్వారా నిర్వాసిత కాలనీలో చట్ట ప్రకారం కల్పించే అన్ని రకాల మౌలిక సదుపాయాల కొరకు పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ వెట్టి లక్ష్మి, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామమూర్తి, పంకు సత్తిబాబు, గుండుపూడి లక్ష్మణరావు , కారం సుందరయ్య, శిరపు తాతబాబు, కుంజా కన్నయ్య, ఆత్మకూరి కాంతారావు ,సిహెచ్ సుబ్బారావు మరియు నిర్వాసిత కాలనీల పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి గైహాజరుపై చర్యలు

విశాలాంధ్ర -దేవీపట్నం: మండల సర్వ సమావేశానికి గైహాజరు అయిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎంపిపి అధ్యక్షన సర్వ సభ్య సమావేశం ఇందుకూరుపేట లోని వెలుగు కార్యాలయం లో జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు పలువురు అధికారులు సమాధానం చెప్పారు. వెలగపల్లి -కాలువకు వంతెన నిర్మించక పోవడం అవతల ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వంతెన నిర్మాణానికి అధికారులు సహకరించాలని కోరారు. అలాగే ఇందుకూరు పేట లోని వ్యవసాయ సహకార పరపతి సంఘం లో రైతులకు విత్తనాలు అందిస్తున్నారు పునావాసంలో వచ్చిన వారికి విత్తనాలు అందిచడం లేదని సభ్యులు లేవనేత్తారు. ఇక సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సభ్యులు సమాధానం ఇచ్చారు. ఇందుకూరు పేట లోని సత్యసాయి వేతనాలు ఇవ్వక సమ్మె తో తాగునీటికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సాల్మన్ రాజు ఎమ్ ఈ ఓ ఎస్ బాలుదోర మరికొందరు అధికారులు ఈ సమావేశానికి హాజరు అయ్యారు.

100 శాతం డ్రాప్ అవుట్స్ నిర్మూలన పై దృష్టి పెట్టండి



విశాలాంధ్ర -సీతంపేట: స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి జీసీడీవో రాము లమ్మ హాజరై,లీప్ యాప్ ప్రతి ఒక్కరు రోజూ 9 గంటలలోపు వేయా లని, ఎన్రోల్మెంట్ పెంచాలని, డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం విద్యార్థులు అందించాలని తెలిపారు అదే విధంగా విద్యార్థులకు జ్వరాలు వస్తే వెంటనే స్పందించి హాస్పిటల్ కు తరలించాలని ఉపాధ్యాయులు అందరికీ సూచించడం జరిగింది. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ బాలుడు ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రరావు అన్ని స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె. రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై కీలక సందేశాన్ని ఇచ్చారు. అనం తరం వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసేందుకు శతాబ్దాలు పడతాయి. అవి నేల నీరు వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటినుంచి ఈ విషయాన్ని తెలుసుకొని ప్లాస్టిక్ వినియో గాన్ని విడనాడాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో, మెయిన్ రోడ్ లో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్, సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్ అప్పనమ్మ, జి. హారతి, కె.శకుంతల, కె.శైలజ, ఎం నాగ మోహన్ రావు,బి. శ్రీనివాస రావు, ఆర్.మౌనిక,పి. మౌనిక, ఎన్ వి వి ఎస్ ఎన్ మూర్తి, సంగం నాయుడు, శీనయ్య, సుబ్బారావు, కన్నయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదాం



విశాలాంధ్ర -రాజవొమ్మంగి: స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై స్థానిక రాజవొమ్మంగి పంచాయతీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలంటూ సర్పంచ్ గొల్లపూడి రమణి తెలిపారు,అలాగే సమావేశానికి వచ్చిన అధికారులు, ప్రజలతో ప్లాస్టిక్ వాడకం మానేద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం,ప్లాస్టిక్ సంచులు వద్దు, కాగితపు సంచులు ముద్దు, అనే నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు,ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడటం తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అనంతరం పంచాయతీ కార్యాలయం నుండి అల్లూరు జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి కాకర సంధ్యారాణి, జెట్టి మధు,విల్లా సత్తిరాజు,అంగన్వాడీ కార్యకర్తలు, వ్యాపారస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచుదాం.. ప్రాణవాయువును పంచుదాం.

విశాలాంధ్ర-చింతపల్లి: ప్రకృతిని కాపాడుతూ, ప్రాణవాయువును అందించే మొక్కలను పెంచడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంఈడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకంవలన ప్రాణికోటికి ప్రాణవాయువు లభిస్తుందన్నారు. అదే క్రమంలో పర్యావరణం పరిరక్షించబడుతుందని, సకాలంలో పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు పండడమే గాక మొక్కలు ఉన ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, వంతల బుజ్జిబాబు, గ్రామ సచివాలయం సిబ్బంది , ఎంజీఎన్‌ఆర్‌ఇ జీఎస్ వీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థుల భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నియంత్రణ : ప్రతిజ్ఞ



విశాలాంధ్ర -పాచిపెంట: ప్లాస్టిక్ నియంత్రణ విద్యార్థులు మేధావులు ప్రజలు భాగస్వామ్యంతోనే సాధ్యము అవుతుందని పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ అన్నారు మండలంలో గల పాంచాలి గ్రామంలో ప్లాస్టిక్ నియంత్రణపై ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా పాంచాలి సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ నియంత్రణకు వ్యాపారులు సహకరించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టడం జరిగినట్లు మండల ప్రత్యేక అధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీవిజే పాత్రో ఇ ఓ ఆర్ డి తోపాటు మండల అధికారులు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు. ..

ప్లాస్టిక్ ఆరోగ్యానికి, పర్యావరణానికి పెనుముప్పు

డిఐఓ డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-గరుగుబిల్లి : ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని డిఐఓ డాక్టర్ జగన్మోహనరావు కోరారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన సిబ్బందితో కలిసి పాల్గొని ఆరోగ్య కేంద్రం,ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రత్యామ్నాయంగా మార్గాలు అనుసరించాలని పిలుపు నిచ్చారు. పట్టణ,గ్రామీణ పరిసరాల శుభ్రతకు పాటుపడుతున్న కార్మికులకు ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్యానికి,పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తుందని వీటికి ప్రత్యామ్నాయంగా క్లాత్ మెటీరియల్ తో తయారైన సంచులు,పేపర్ కవర్స్,మెటల్,స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్లాస్టిక్ క్రమేణా చిన్న మైక్రోప్లాస్టిక్ గా విచ్ఛిన్నమై నీరు,గాలి,ఆహారం ద్వారా మనలో ప్రవేశించి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు.ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్ కు ప్రధాన కారణభూతం ప్లాస్టిక్ కాలుష్యమని తెలిపారు.సర్వే నివేదికల ప్రకారం గర్భస్థ శిశువు మొదలు ప్లాస్టిక్ ప్రభావానికి లోనై పుట్టుక లోపాలు,నెలలు నిండక ముందే కాన్పు అవ్వడం,ఆకస్మికంగా అబార్షన్ అవ్వడం కొన్నిసార్లు మృత శిశువు జన్మించడం జరుగుచున్నాయి. గర్భిణీలు ప్లాస్టిక్ వినియోగానికి మరింత దూరంగా ఉండడం శ్రేయస్కరమని తెలియజేశారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ తో ఉన్న వేడి ఆహార పదార్థాల వినియోగించడం ఎక్కువ అనర్థం కలుగుతుందన్నారు. పర్యావరణాన్ని ఆందోళన కలిగించే అంశాల్లో ప్లాస్టిక్ కాలుష్యం ప్రధానమైనది. భూమి నీటిని పీల్చుకునే శాతం తగ్గిపోవడం,ఆకస్మిక వాతావరణ మార్పులు, భూ, జల జీవరాశులపై ప్రభావం తద్వారా పర్యావరణ అసమతుల్యతకు దారి తీస్తుందన్నారు.అనంతరం అందరిచే స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఎంకె. తిరుమల ప్రసాద్,ఎపిడిమియాలజిస్ట్ డా కౌశిక్,ఆయుష్ వైద్యాధికారి డా వర్మ,డెమో సన్యాసిరావు,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,సూపర్వైజర్స్ జగదీశ్వరి, ఉదయకుమారి, వైద్య సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

తూరుమామిడి పనుకు చెరువు గండి పూడ్చాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు పరిశీలన

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో తూరు మామిడి గ్రామం లో పనుకు చెరువు 17వ తేదీ రాత్రి కురిసిన భారీ వర్షాలకు గండి పడింది ఈ చెరువు ను సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు పరిశీలించారు ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం వెంగళ రాయ సాగర్ పరిధిలో గల చెరువులు, కాలువలు మరమ్మత్తు లు చేయకపోవడం తో ఎక్కడెక్కడ కాలువలు చెరువులు గండ్లు పడతాయని రానున్న సీజన్ లో చివరి భూములకు నిరువెళ్లడం కష్టం అని అన్నారు పనుకు చెరువు క్రింది భాగం లో సుమారు 200 ఎకరాల కు సాగు నీరు అందించాలని అటువంటి చెరువు గండి పడడం తో 200 ఎకరాల ఆయకట్టుకు నీరు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు, సుమారు 6 నెలలు పాటు వేసవి లో ఉపాధి హామీలు పనులు జరిగినా పనులు జరపలేదు అని కారణంగా తూటి బలిసిపోయి నీరు కదలే పరిస్థితి లేకపోవడం తో గండి పడిందని అని గండి పడడం తో సుమారు 5 ఎకరాల భూమి నష్టపోయిందని, రైతు లకు నష్టపరి హారం ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం గండి పూడ్చి 200 ఎకరాల భూమికి సాగునీరు అందించాలని డిమాండు చేశారు.

నూతన తహసిల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్త వీధి మండలం నూతనంగా మండల రెవెన్యూ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన హెచ్ అన్నజీ రావు ను జికే వీధి టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాల్వాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. మండలంలో పోడు భూములకు పట్టాలు, తల్లిదండ్రులు మరణించిన అనంతరం అన్నదమ్ములకు పట్టాలు విడదీయక ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ రాయితీ కోల్పోతున్నారని, కాఫీ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తాసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, తాసిల్దార్ సానుకూలంగా స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, ముక్కులి రమేష్, మరణి కోటేశ్వరరావు, మామిడి బాలయ్య, ముట్టడం నూకరాజు, వి రామకృష్ణ, శెట్టి రామారావు, ఎం రామకృష్ణ, గొర్లె కోటేశ్వరరావు, కాకూరి వెంకటరమణ, వండలం బాలయ్య, ముర్ల భూపతి, జర్ర సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ తో పర్యావరణానికి. ముప్పు

- చేయి చేయి కలుపుదాం ప్లాస్టిక్ నిర్మూలిద్దాం
- అందరి భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం
- తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్

విశాలాంధ్ర-ఎటపాక: ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగంతో సమస్త జీవకోటికి తీరని నష్టం వాటిల్లుతుందని తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా శనివారం మండలంలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ రాజ్య లక్ష్మీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఎస్పీఎం ప్రశాంత్ పాల్గొన్నారు. భాగంగా ప్ల కార్డులతో ఎస్బిఐ, పోస్టు ఆఫీసు మీదుగా ప్రధాన రహదారిపై ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని స్లోగన్ ఇస్తూ అవగాహన కల్పించారు. తపాల శాఖ వద్ద మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్, వెంకట్ లు మాట్లాడుతూ ప్రకృతి లోని అన్నీ జీవులకు ప్లాస్టిక్ తో నష్టం వాటిల్లుతుందన్నారు. మనం స్వప్రయోజనం కోసం ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు మనతో పాటు ఇతర జీవులకు హాని కలిగిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులు వేరే వాటిని ఉపయోగించాలన్నారు. గృహ అవసరాలకు నిత్యం ప్లాస్టిక్ వస్తువులను తీసుకు రావడం పరిపాటిగా మారిందన్నారు. బాధ్యతా యుతంగా వ్యవహరిస్తే ప్లాస్టిక్ మహమ్మారి అంతం అవుతుందన్నారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన చార్ట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ ఆద్యంతం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సత్య మల్లికా, భానీం, శ్రీనివాసరావు, జ్యోత్స్న, సంధ్య, ప్రసన్న, అప్పాజీ, నాగేంద్రమ్మ, నవ్యత, కృపా, ఇమాన్ని, శివాని, వాసవి, దివ్య, వెంకటలక్ష్మి, శ్రీను, శివ దేవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో బాబుషూరిటీ - మోసం గ్యారంటీ

మండలంస్థాయి కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలోనిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీతానగరం మండలం విస్తృత స్థాయి సమావేశంను నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు అధ్యక్షతన శనివారం సాయంత్రం జరిగింది. బాబు షూరిటీ మోసం గ్యారంటీ - చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ మండల స్థాయి విస్తృత స్థాయి పార్టీ శ్రేణుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు క్యూఆర్ కోడ్ ను ప్రదర్శించి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈనెల21నుంచి గ్రామాల్లో నిర్వహించ బోయే ఇంటి ఇంటికీ వంచన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహణపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.సందర్భంగా విడుదల చేసిన డాక్యుమెంట్లో చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన బాండ్లు గురించి, గత జగనన్న ప్రభుత్వం నాటి పథకాలు ఎలా ఎగరకొట్టారు, అలాగే చంద్రబాబు మోసాలవల్ల గత ఏడాదికాలంగా సూపర్ సిక్స్ పథకాలు రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, ప్రజలకు కలిగిన నష్టం ఎంత అన్నది గ్రామాలలో గల ప్రజలు అందరికీ వివరించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమం 21వంచి గ్రామంలో ఎంపిక చేసిన ప్రాంతంలో రచ్చ బండ మాదిరిగా కుర్చీలు వేసుకుని, వారికి వివరించేలా చేయాలి అని కేడర్ కు దిశానిర్దేశం చేస్తూ ఆ కార్యక్రమంలో జగన్ గారి 35 నిమిషాల వీడియో లేదా, ఆడియోను వారికి వినిపించాలి. అలాగే నాడు చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన బాండ్లను చూపించడంతో పాటు, ఎంత నష్టం కలిగిందీ అన్న విషయం వ్యక్తిగా స్పష్టంగా తెలిపి చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాన్ని తెలుసుకుని ప్రజలే కూటమి నాయకుల్ని ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఈవిస్తృత స్థాయి సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, ఎంపీపీ బలగ రవణమ్మ, మహిళా విభాగం అధ్యక్షులు దాసరి నాగరత్నం, రాష్ట్ర పంచాయితీ విభాగం కార్యదర్శి నడిమింటి రామకృష్ణమ్మ,మాజీ శనపతి ప్రసాద్ పాత్రుడు, రైతు విభాగం అధ్యక్షుడు ఆర్నీ, సీనియర్ నాయకులు మర్రాపు ధనుంజయ, పోల ఈశ్వరనారాయణ, బురిడి సూర్యనారాయణ, మండల యువజన విభాగం అధ్యక్షులు దాసరి కిషోర్, వివిధ నియోజకవర్గ విభాగాల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జిల్లా పార్టీ ప్రతినిధులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల హోదాలలో గల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఢిల్లీకి,వెళ్లిన బుడితి....

విశాలాంధ్ర-పాలకొండ: కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరి పై నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 20 21 22 తేదీలలో ఢిల్లీలో జరగనున్న సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కెఎం)జాతీయ మహాసభలకు పార్వతీపురం మన్యం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిసాన్ మోర్చా జాతీయ కౌన్సిల్ సభ్యులు బుడితి అప్పలనాయుడు ఢిల్లీకి శనివారం పయనమయ్యారు పార్వతీపురం మన్యం జిల్లా తో పాటు ఉత్తరాంధ్రలో రైతు వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ రైతులతో కలిసి హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్న అప్పలనాయుడు ఈ సమావేశాలకు వెళ్లడం అభినందనీయమని యావత్ రైతాంగం అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న మూడు రోజులు సమావేశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నల్ల చట్టాలను వ్యతిరేకించి యావత్ రైతాంగానికి మేలు జరిగే విధంగా గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని బలోపేతం చేసి రైతులకు అవగాహన కల్పిస్తూ రైతుల హక్కుల కోసం పోరాటాలు మరింత ఉదృతం చేయాల్సిన పరిస్థితి ఆసన్నమైందని అన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై పాచిపెంటలో ర్యాలీ

విశాలాంధ్ర-పాచిపెంట: ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టాలని ప్లాస్టిక్ వ్యర్థాలతో వ్యాధులు వారిని పడుతున్నమని పార్టీ సర్పంచ్ ఈ సంతోష్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన పార్టీల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణ పై ప్రజలు అవగాహన కలిగినప్పుడే ప్లాస్టిక్ వ్యర్థాలు నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం మండల కేంద్రమైన పాచిపెంట సచివాలయం 1లో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సమావేశం సర్పంచ్ పి సంతోష్ ఆధ్వర్యంలో గ్రామసభ శనివారం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో గల పలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు కొరకు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కొరకు తీర్మానం చేశారు. అలాగే మండల కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల నష్టాలను వివరిస్తూ ర్యాలీ ద్వారా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో నిరుపేదలు గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని పలు ఉద్యోగస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దీపక్ పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలు ఎంపీటీసీ సభ్యులు పల్లెడ ఉమామహేశ్వరరావు మండల టిడిపి నాయకులు పూసర్ల నర్సింగరావు నడిపిల్లి బాబా స్వామి, ఉప సర్పంచ్ వెంకటరమణ వీఆర్వోలు అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలన ద్వారా స్వర్ణాంధ్ర గ్రామాలుగా తీర్చిదిద్దాం

విశాలాంధ్ర-సీతంపేట: గ్రామ పంచాయితీలో స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామాల్లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు పరిశుభ్ర అవగాహనపై మరియు ప్లాస్టిక్ నిషేధించే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు లో భాగంగా ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది . సీతంపేటలో గల షాపులు దగ్గరకి వెళ్లి ఫంచేట గ్రామపంచాయితీలో జనమంది ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదు గుడ్డ సంచులు మాత్రమే ఉపయోగించాలని వారికి అవగాహన కల్పించడం అయినది సదరు కార్యక్రమంలో గౌరవ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిన్న బాబు గారు , గౌరవ ఎంపీడీ బీబీ మిస్రో గారు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది ఎంఈఓ 2 వారు అందరు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

పేదరికం లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం

జిల్లా రెండవ అదనపు జడ్జి దామోదరరావు వెల్లడి

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : ప్రస్తుత సమాజంలో పలు రకాలైన నష్టాలకు గురి అవుతున్నామంటే దానికి ప్రధాన కారణం పేదరికం. ఈ పేదరిక నిర్మూలన గ్రామీణ ప్రాంతాలలో అధికంగా ఉందని గ్రామీణ పేదరిక నిర్మూలన అనేది మన చేతుల్లోనే ఉందని జిల్లా రెండవ అదనపు జడ్జి ఎస్ దామోదర రావు అన్నారు శనివారం ఆయన మండలంలోని బొమ్మిక గ్రామంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన అనేది మీ చేతుల్లోనే ఉందని అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి తన విద్యా ప్రమాణ స్థాయి మెరుగుపరుచుకుని మంచి విద్యార్థిగా జ్ఞానాన్ని సంపాదించాలని అనంతరం మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలని ఆయన అన్నారు అదేవిధంగా రైతులు వ్యవసాయంలో నూతనంగా వస్తున్న యాంత్రిక పద్ధతులు ద్వారా అధిక దిగుబడును సాధిస్తే ఆ విధంగా కూడా పేదరిక నిర్మూలించుకుని ఆకాశము ఉందని ఆయన అన్నారు అలాగే ప్రస్తుతం (మాదకద్రవ్యాలు) అందిస్తున్న సర్కారీ రుణాలు సక్రమంగా వినియోగించుకుంటే పేదరికం ఈ విధంగా కూడా నిర్మూలించుకో వచ్చని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉంటూ ఆ మిగులు ఆదాయంతో పిల్లల భవిష్యత్తుకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు మరియుబాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ఆయన ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీని పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కిటుముల సర్పంచ్ రమణమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి: పంచాయతీని పరిశుభ్రతకు మారు పేరుగా తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని కిటుముల పంచాయతీ సర్పంచ్ రమణమ్మ అన్నారు. ఈ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, పంచాయతీ కార్యదర్శి జగదీష్ లతో కలిసి శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిటుముల పంచాయితీని పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దటమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. గ్రామాలు చుట్టుప్రక్కల, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత లేని కారణంగా మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబల ప్రమాదం ఉందని, అటువంటి వ్యాదులనుండి ప్రాణ రక్షణ పొందేందుకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, వైకాపా సీనియర్ నాయకులు వనుము పోతురాజు, భాస్కర్ రావు, కూటమి పార్టీల నాయకులు, పలద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలు క్లాప్ మిత్రాలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్ పై ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పోలీస్ శాఖ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రంపచోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ప్రొబేషన్ ఎస్ ఐ లు భూక్యా నాగమణి, బి ఇందిర ల చే విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్స్ వారి యొక్క విద్య ఎలా కొనసాగింది, ఏ విధంగా ఉద్యోగాలు సాధించారు అనే పలు అంశాలు గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. కష్టపడి చదివితే అందరు ఉన్నత స్థానాలకు అధిరోహిస్తారని, మన కుటుంబ పేదరికాన్ని ప్రారదో లాలంటే విద్య ఒకటే ఆయుధమని నాగమణి పేర్కొన్నారు. ఎవరు సమయాన్ని వృథా చేసుకోవద్దని విద్యార్థులందరూ ఉన్నత స్థానాలకు ఎదిగి వారి తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఇందిరా విద్యార్థుల ను కోరారు. అనంతరం కళాశాల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రవికుమార్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు నాగమణి , ఇందిర ల ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు చక్రవర్తి , వెంకటేష్, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య సేవలు మరింత చేరువ కావాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువై మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. 104 మన్యం జిల్లా మేనేజర్ గా ఎస్ కృష్ణ బాధ్యతలు చేపట్టిన తర్వాత శనివారం స్థానిక ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించి 104 వాహనాల యొక్క స్థితిగతులను, ప్రజలకు అందుతున్న సేవలు ,వాహనాలు యొక్క పనితీరు ,వాటి నిర్వహణ తదితర వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వం వైద్య, ఉపాధి, విద్యా రంగాలు మెరుగుపరిచేందుకు దృఢ సంకల్పంతో ఉందని ,ఈ అవకాశాన్ని ప్రజలకు చేరవేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు సహకరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్తున్న 104 వాహనాల్లో పరికరాల పనితీరు సక్రమంగా ఉండాలని, ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు రోగులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని తెలిపారు.

పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక డ్రైవ్

చెత్తను మురుగు కాలువలలో వేయకుండా పంచాయతీకి సహకరించండి - సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : పారిశుధ్య మెరుగు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ దురియ పుష్పలత అన్నారు. చింతపల్లి మేజర్ పంచాయతీలో గత ఐదు రోజులుగా గ్రామ పుర వీధులలో రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు మురుగు కాలువలలో పేరుకుపోయిన పూడిక తీతల కార్యక్రమాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కుమార్ తో కలసి ఆమె పర్యవేక్షించారు. అదే క్రమంలో వీధి లైట్లు వేయించారు. మురుగు కాలువలలో పేరుకు పోయిన పూడికను తీయించుటతో పాటు విను వెంటనే ట్రాక్టర్ సహాయంతో చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

మిస్టర్ సోల్జియర్ చిత్రం ట్రైలర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : బాలాజీ దర్శకత్వంలో రూపొందించిన మిస్టర్ సోల్జియర్ సినిమా ట్రైలర్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర శనివారం ఆవిష్కరించారు. పార్వతీపురం సిఎన్ఎస్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్ర నిర్మాణాలకు కావలసిన అద్భుత లోకేషన్స్ పార్వతీపురంలో ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పారని వెల్లడించారు. పార్వతీపురంలో సినిమాలు తీస్తే తప్పక విజయవంతం అవుతుందని తెలిపారు. సోల్జియర్ సినిమా యువతను దేశభక్తి వైపు మళ్ళిస్తుందని ఆకాంక్షించారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లోని సైన్యంలో ఒకరు ఇంటికి ఒకరు దేశ సేవకు అంకితం అయి ఉంటారని ఆ విధంగానే దేశ సేవలో ఆ రాష్ట్రాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో ఉంటారని తెలిపారు. అయితే కొన్ని రాష్ట్రాల్లో యువకులు సైన్యం లో చేరేందుకు ఆసక్తి చూపక పోవడం విచార కరమని పేర్కొ న్నారు. సైని కులకు వివాహాలు త్వరగా జరగవని, ప్రమాదాలు జరుగుతాయనే భావన ఎక్కువగా ఉందని అది తప్పుడు అభిప్రాయం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి పెరగాలని అదే భారతదేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతుందని వెల్లడించారు. మిస్టర్ సోల్జియర్ సినిమా తర్వాత తెలుగు రాష్ట్రాల యువకుల్లో మార్పు వస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయప్రకాష్ నారాయణ, కోరాడ నారాయణరావు, గొట్టాపు వెంకటనాయుడు, రౌతు వేణుగోపాల్, రాపాక అనంత్ తదితరులు పాల్గొన్నారు.